క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



చేవెళ్ల: పడిపూజలో పాల్గొన్న స్వాములు

చేవెళ్ల: చేవెళ్లలోని అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా శనివారం పడిపూజ నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రత్యేక పూజ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్పస్వామి అభిషేకాలు నిర్వహించారు. చేవెళ్లకు చెందిన కొజ్జెంకి సుదర్శన్ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. అయ్యప్ప స్వామి పూజను కృష్ణన్ గురుస్వామి నిర్వహించారు.

నందిగామలో..



అన్నదానం చేస్తున్న మంకాల శ్రీశైలం

నందిగామ: చేగూరు సమీపంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో చేగూరుకు చెందిన మంకాల శ్రీశైలం అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. గురుస్వాములు గుండాల కుమార్, శ్రీను, శివ, నర్సింహా, రాజు, శరత్, ప్రశాంత్, మహేశ్, పవన్, సతీశ్, మల్రెడ్డి, రాజశేఖర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోండి

చైతన్య యూనివర్సిటీ కులపతి డాక్టర్ సిహెచ్ పురుషోత్తమ్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని హిమాయత్‌నగర్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సిహెచ్ పురుషోత్తమ్‌రెడ్డి, ఉపకులపతి ఆచార్య దామోదర్‌లు పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ సమీపంలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులకు ఓరియంటేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై కులపతి పురుషోత్తమ్ రెడ్డి, ఉపకులపతి ఆచార్య దామోదర్‌లు మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఉన్నత విద్యతోనే బంగారు భవిష్యత్ నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సిహెచ్ సాత్వికారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, డీన్ రాజు, రీసర్చ్ డీన్ ఆర్ క్రిష్టఫర్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఉషా పాలియత్ ఇన్క్యూబేషన్ హబ్ డైరెక్టర్ డాక్టర్ నందితాసేతీ



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న నందితాసేతీ

మొయినాబాద్‌రూరల్: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ప్రముఖ ఉషా పాలియత్ ఇన్క్యూబేషన్ హబ్ డైరెక్టర్ డాక్టర్ నందితాసేతీ అన్నారు. శనివారం అజీజ్‌నగర్ చౌరస్తాలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నందితాసేతీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు కమ్యూనికేషన్ ఎంటర్‌ప్రెన్యూయర్ షిప్‌లో ముందుండాలన్నారు. వారు అన్ని రంగాల్లో పాల్గొన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు విజ్ఞాన వంతులుగా ఎదుగుతారని సూచించారు. మార్కెట్‌లో జరుగుతున్న లాభ, నష్టాలు తెలుసుకోవడమే కాకుండా అనుభవాల ద్వారా వ్యాపారం చేసుకోవచ్చునని ఆయన సూచించారు. సమర్థవంతులుగా ముందుకు వెళ్లినప్పుడే విజ్ఞానం పెరిగి మంచి ఆలోచనలతో చేస్తున్న పనిలోగానీ, వృత్తిలోగానీ ఆర్థికాభివృద్ధి ఇస్తుందన్నారు. అనంతరం నందితాసేతీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్క్యూబేషన్ ఎంటర్‌ప్రెన్యూయర్ షిప్ ఎండీ డాక్టర్ హరివర్ధిని, తాడేపల్లి సీతారాం, రజనీ కాసాల, డీన్ డాక్టర్ ఎ పద్మజ, ప్రిన్సిపాల్ సాయిబాబారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నుంచి శాసనసభకు

ఎమ్మెల్యేగా విజయం సాధించిన వీర్లపల్లి శంకర్

సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ● విద్యార్థి దశ నుంచే తనదైన పాత్ర



షాద్‌నగర్: వ్యవసాయ కుటుంబంలో పుట్టి..విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్నాడు. సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. కల సాకారం చేసుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశాడు. చివరికి అనుకున్నది సాధించాడు. షాద్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వీర్లపల్లి శంకర్ విజయ ప్రస్థానం ఇది.

వ్యవసాయ కుటుంబంలో జన్మించి..

నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలోని రజక సామాజిక వర్గానికి చెందిన రామయ్య, అంజమ్మ దంపతుల కుమారుడు కాస్లాబాద్ శంకరయ్య. ఈయన 1969, మార్చి 15న జన్మించాడు. తమ కున్న కొద్ది పాటి పొలంలో రామయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ శంకరయ్యను చదివించారు. నందిగామలోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన శంకరయ్య 1988లో షాద్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ పూర్తి చేశాడు. అనంతరం హైదరాబాద్‌లోని సిటీ కళాశాలలో బీకాం పూర్తి చేశారు.

ఊరి పేరు ఇంటి పేరుగా..

వీర్లపల్లి శంకర్ అసలు పేరు కాస్లాబాద్ శంకరయ్య. స్వగ్రామం వీర్లపల్లి. చిన్నప్పటి నుంచి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఆయనను అందరు వీర్లపల్లి శంకర్‌గా పిలుస్తూ వచ్చారు. ఆ పిలుపే వీర్లపల్లిగా మారింది.

కలసాకారం అయ్యింది ఇలా..

షాద్‌నగర్ ప్రాంతం కాంగ్రెస్‌కి కంచుకోటలాంటిది. అయితే 1952 నుంచి ఇప్పటి వరకు జరిగిన 16 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 సార్లు విజయం సాధించింది. 1985, 1994, 2014, 2018 ఎన్నికల్లో తప్పా మిగిలిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. రజక సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని, కాంగ్రెస్ గెలువదని కొందరు, శంకర్‌కు టికెట్ ఇస్తే పార్టీని వీడిపోతామని మరి కొందరు ఇలా ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అయినా ఎక్కడా సహనం కోల్పోకుండా పట్టు వదలని విక్రమార్కుడిలా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. షాద్‌నగర్ మీదుగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో పాటు పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేసి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. వీర్లపల్లి శంకర్ చేస్తున్న పోరాటానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తోడయ్యాడు. బీఆర్‌ఎస్ నుంచి చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తన అనుచరగణంతో సొంతగూటికి చేరుకోవడంతో షాద్‌నగర్‌లో కాంగ్రెస్ బలోపేతం అయ్యింది. వీర్లపల్లి, చౌలపల్లి, మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు ఎన్నికల్లో తమదైన వ్యూహాలతో ముందుకు వెళ్లారు. చివరికి అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మ్రోగించి షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.

ఇదీ రాజకీయ ప్రస్థానం..

చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్న శంకరయ్య రాజకీయం వైపు అడుగులు వేశారు. 1992లో వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్‌లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1995 నుంచి 2002 వరకు వీర్లపల్లి సర్పంచ్‌గా పని చేశారు. 2004 నుంచి 2014 వరకు కొత్తూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పని చేశారు. 2014లో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం 2018 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డారు. అనంతరం బీఎస్పీలో చేరి ఆ పార్టీ నుంచి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ క్రమంలో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరి నియోజకవర్గ బాధ్యతలు చేపట్టారు. 2021 నుంచి పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్‌లో రాహుల్‌గాంధీ , రేవంత్‌రెడ్డిలతో అభివాదం చేస్తున్న వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు

షాబాద్: పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్స్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ 237 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. సర్పంచ్ రాములు, ఎంపీటీసీ పార్వతమ్మ, పాల్గొన్నారు.

శంకరన్నతో సెల్ఫీ

షాద్‌నగర్‌రూరల్: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న సందర్భంగా మంచన్‌పహాడ్ గ్రామానికి చెందిన మౌనిక ఆయనతో సెల్ఫీ దిగి సంతోషం వ్యక్తం చేసింది.



సెల్ఫీ దిగుతున్న మౌనిక

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఎల్లనమోని రవీందర్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌యాదవ్

కేశంపేట: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉండి పరిష్కరించాలని ఎంపీపీ ఎల్లనమోని రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం మండల సర్వసభ సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 33 కేవీ విద్యుత్ లైన్ కనెక్షన్‌ను ఇంటిపై నుంచి ఇచ్చారని దానిని తొలగించాలని సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. అలాగే కేశంపేట నుంచి చౌలపల్లి వరకు సాయంత్రం బస్సుసర్వీసులను పెంచాలని సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి ఆర్టీసీ అధికారులను కోరారు. బోధునంపల్లి, పుట్టోనిగూడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులను కోరారు. అనంతరం ఎంపీపీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నిధులను మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనురాధ, తహశీల్దార్ అజీం అలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత, మండల పశువైద్యాధికారి డాక్టర్ నివేధిత, మండల విద్యాధికారి మనోహర్, ఎఈ భూపాల్, ఎంపీఓ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అమలు అభినందనీయం

హుడాకాంప్లెక్స్: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్‌రెడ్డి రంగారెడ్డిని శనివారం సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల అరవింద్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరు గ్యారంటీలలో రెండింటినీ అమలు చేయడం అభినందనీయమన్నారు.

విద్యార్థులకు చదువే ఆయుధం

దళిత స్త్రీ శక్తి నేషనల్ కన్వీనర్ గడ్డం ఝాన్సీ



తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో అవగాహన కలిస్తున్న ఝాన్సీ

షాబాద్: విద్యార్థులకు చదువే ఆయుధమని దళిత స్త్రీ శక్తి నేషనల్ కన్వీనర్ గడ్డం ఝాన్సీ పేర్కొన్నారు. శనివారం షాబాద్, తాళ్లపల్లి, మొయినాబాద్, తోలుకట్ట, చేవెళ్ల, గుండాల, చనివెళ్లి ఉన్నత పాఠశాలల్లో ఆదివాసి బాలికలపై హింసకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. 'విద్య అనే ఆయుధం ద్వారానే పేదరిక నిర్మూళన సాధ్యమనే' అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా దళిత స్త్రీ శక్తి మన తెలుగు రాష్ట్రాలలో ఆదివాసి స్త్రీలపై, బాలికలపై జరుగుతున్న హింసను రూపుమాపేందుకు కృషి చేస్తామన్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు 16 రోజులు, సభలు సమావేశాలు, రౌండ్ టేబుల్, కాన్ఫరెన్సులు, లీగల్ క్లీనిక్ వంటివి నిర్వహిస్తామన్నారు. 17 సంవత్సరాల నుంచి హింసకు వ్యతిరేకంగా పనిచేస్తున్నామన్నారు. కుటుంబంలో సమాజంలో స్త్రీ, పురుష అసమానతలను తొలగించాలన్నారు. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటే సమాజంలో అసమానతలను తొలగించొచ్చన్నారు. చిన్న వయస్సు నుంచే జెండర్ సమన్యాయం దిశగా పిల్లల్ని పెంచాలని సూచించారు. ఎక్కడైతే అసమానతలు, వ్యత్యాసాలు ఉంటాయో అక్కడ హింస పెరిగే అవకాశమెక్కువ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘమేశ్వర్‌రెడ్డి, కిరణ్మయి పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న పట్లోళ్ల అనంతరెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అల్లాడ గ్రామంలో శనివారం ఉదయం 8 గంటలకు ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడు గతంలో పెద్దమంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, అక్కడి నుంచి రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన ఆయన తిరిగి ఇంటికి వెళ్లినట్లు తోటి ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాలు, ఎస్‌టిఎఫ్ అధ్యక్షుడు యు పోచయ్య, టీఎస్ పీఆర్టీయూ అధ్యక్షుడు చెన్నయ్య, ఉపాధ్యాయులు రాంచందర్ తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

అరిస్టాటిల్ పీజీ కళాశాలప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

మొయినాబాద్: విద్యార్థులు నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చిలుకూరు రెవెన్యూలోని అరిస్టాటిల్ పీజీ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం ఇండస్ట్రీయల్ విజిట్ నిర్వహించారు. లాలాగూడలోని రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్‌ను సందర్శించారు. క్లాస్ రూంలో నేర్చుకునే పాఠాలు నిజ జీవితంలో ఎలా ఉపయోగపడతాయి, ఉద్యోగ, వ్యాపార సంస్థల నిర్మాణం, విధి విధానాలు ఎలా ఉంటాయి, ఎలా నిర్వహిస్తారని ప్రత్యక్షంగా వీక్షించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కనకారావు, రాజశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చేవెళ్ల: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసేదిశగా అడుగులు వేస్తోందని కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీంభరత్, డీసీసీ మాజీ అధ్యక్షుడు పి వెంకటస్వామి, సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చేవెళ్లలోని బస్‌స్టేషన్ వద్ద ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. రేవంత్‌రెడ్డి, సోనియా గాంధీ చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్వంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు డీవీఆర్, బుచ్చిరెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, డీసీసీ నాయకులు ఆగిరెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, సరిత, ఎంపీటీసీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు పట్టణంలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మామిడి శ్యాంసుందరెడ్డి, జె. సుదర్శన్‌గౌడ్, శివశంకర్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, సురేందర్, సత్తయ్య, దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: మొయినాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల అధ్యక్షుడు మాణయ్య, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వీరభద్రస్వామి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, జంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చేవెళ్ల: కేక్ కట్ చేస్తున్న నాయకులు



మొయినాబాద్: కేక్ తినిపిస్తున్న నాయకులు



చేవెళ్ల: మాట్లాడుతున్న పామెన భీంభరత్

నందిగామ: నందిగామలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఎంపీటీసీలు దేపల్లి కుమార్ గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్లచెన్నయ్య ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీలు వెంకట్ రాంరెడ్డి, తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం, బాబర్‌అలీఖాన్, తిరుపతిరెడ్డి, మసూద్‌ఖాన్, శ్రవణ్‌రెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీల అమలు

మండల అధ్యక్షుడు గౌన్ల నిరంజన్‌గౌడ్

మొయినాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీల్లో రెండిటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, నక్కలపల్లి గౌన్ల నిరంజన్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రచారం నిర్వహించి విజయం సాధించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ చికిత్స పరిమితి రూ.10లక్షలకు పెంపు వంటి పథకాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.